ఆత్మీయుల పలకరింపులు

— తిరుమలశ్రీ

ఇంటికి వస్తూనే చికాకుగా చేతిలోని హాండ్‌బ్యాగ్‌ని టేబిల్ మీదికి గిరవాటేసి బెడ్‌మీద వాలిపోయింది అరుణ.

రోజూ కాలేజీ నుంచి వస్తూనే, 'హాయ్, మమ్మీ!' అంటూ హుషారుగా పలకరించే కూతురు.. వాష్ చేసుకుని వచ్చి స్ట్రాంగ్ కాఫీ త్రాగి, తన దగ్గర కూర్చుని వంటపనిలో సాయం చేస్తూ కబుర్లు చెప్పే కూతురు... ఆ రోజు త్వరగా రావడమేకాక మౌనంగా, తిన్నగా గదిలోకి వెళ్ళిపోవడం చూసి ఆమె వెనుకే వెళ్ళిన శాంతమ్మ - అరుణ సరాసరి మంచమెక్కడం చూసి ఆశ్చర్యపోయింది. ఆందోళన చెందింది.

"ఏమిటే అమ్మాయ్, ఒంట్లో బాగోలేదా? పడుకున్నావేమే?" అంటూ ఆత్రుతగా ప్రశ్నించిందావిడ, కూతురి దగ్గరికి వెళ్ళి జ్వరంగాని వచ్చిందేదమోనన్నట్లు నుదుటిమీద చేయి వేసి చూస్తూ.

"నాకంఏ కాలేదుగాని నన్ను కాసేపు వొంటరిగా వుండనియ్యవే" అన్న కూతురి స్వరంలోని విసుగుదలను గుర్తించి, ఏదో జరిగుంటుందని గ్రహించింది ఆ తల్లి. అప్పుడు ఏమడిగినా ఫలితం వుండదు సరిగదా, కూతుర్ని మరింత విసిగించినదాననవుతాననుకుని, అప్పటికి వూరుకుని అక్కణ్ణుంచి వెళ్ళిపోయిందావిడ.

అరుణకు పాతికేళ్ళుంటాయి. కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ చేసింది. ఓ జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. చక్కటి క్రమశిక్షణ గల మనిషిగానేకాక, మంచి లెక్చరర్ అని కూడా పేరు తెచ్చుకుంది.

అరుణ కళ్ళు మూసుకుని పడుకుందేగాని, ఆమె బుద్రలో ఆలోచనలు సుళ్ళు తిరుగు తున్నాయి. చెడుతలపులు వెంటాడి వేధిస్తు న్నాయి.

ఆడపిల్ల గుమ్మం దాటితే చాలు ఎన్నో అవమానాలు, అవాంతరాలూ ఎదుర్కోవలసుం టుంది. ఉద్యోగం చేస్తూన్న పిల్లయితే మరీను. వయసులో ఉన్న స్త్రీ కంటబడితే చాలు, 'హరేరామ, హరే కృష్ణ' అనుకుంటూ జపం చేసుకునే ముదుసలి కూడా 'హలో, ఔ లవ్ యు!' అనడానికి వెనుదీయడు. ఇంగితజ్ఞానం ఇగిరిపోతుంది. వయసు తారతమ్యాలు, వావి వరుసలు వుండవు. బస్సులలో, జనసమ్మర్దంలో స్త్రీ శరీరాన్ని తాకి పిచ్చి ఆనందాన్ని పొందే

ప్రియదత్త

సకుటుంబ సచిత్ర వార పత్రిక

14.01.2004

సంక్రాంతి సంచికగా వెలువడుతుంది

ఈ సంచికలో ప్రచురణకి పరిశీలనార్థం తమ రచనలని పంపే రచయిత(త్రు)లు, చిత్రకారులు, కార్టూనిస్టులు, కవులు వారు రాసిన కథలు, వ్యాసాలు, రంగవల్లికలు, చిత్రాలు, కార్టూన్‌లు, కవితలని డిసెంబరు 15, 2003 లోగా మా కార్యాలయానికి పంపవలసినదిగా కోరుతున్నాము.

- సంపాదకుడు

పురుషపుంగవుల మాట సరేసరి.

కాని.. ముక్కుపచ్చలారని ఓ కుర్రాడు.. ఇంకా స్కూలు వాసనలు వీడని పసివాడు. పట్టుమని పదహారేళ్ళయినా నిండని ఓఆ విద్యార్థి

'గురుదేవో మహేశ్వరః ' అన్న సత్యాన్ని విస్మరించి, తనకు చదువు చెప్పే గురువును వయసులో, విజ్ఞానంలో, అనుభవంలో తనకంటె అధికురాలిని -

కేవలం 'ఆడది' అన్న నదృష్టితో చూడడం.. వెంటాడడం.. తలుచుకుంటేనే వొళ్ళంతా కంపరమెక్కుతోంది అరుణకు.

తల్లి తెచ్చిచ్చిన స్ట్రాంగ్ కాఫీ త్రాగి, ఆనాటి దినపత్రికను తీసుకుని పెరట్లోకి నడిచింది ఆమె. నందివర్ధనం చెట్టుకింద కూర్చుని న్యూస్‌పేపర్ తెరిచింది.

"అయితేళ్ళ బాలికపైన యాభై ఏళ్ళ వృద్ధుడి అత్యాచారం.."

'నలభై ఏళ్ళ గృహిణిని రేప్‌చేసిన ఇరవై ఏళ్ళ యువకుడి ఉదంతం..'

హు! 'ఏ దేశపు చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం?' అని కవి అన్నట్లు - ఏ వార్తాపత్రిక తెరిచినా రేపులూ, మర్డర్లు, దొంగతనాలు, దోపిళ్ళు తప్ప పాఠకులకు స్ఫూర్తినిచ్చే సమాచారమేదీ కనిపించదు. తెల్లవారి ఆత్రుతగా దినపత్రిక తెరిచేవారికి మొదటిపేజీలో పతాక శీర్షికలతో దర్శనమిచ్చే వార్తలివే! ఇక వ్యాపారధోరణిలో సాగే పత్రికలు సరేసరి - పచ్చి శృంగార కథలూ, మూఢనమ్మకాలకు వూపిరిపోసే క్షుద్రశక్తుల పిచ్చి నవలలూ...

టీ.వి ఆన్ చేస్తే సినిమాల కబుర్లు, కొగలింతల కవ్వింపులూ, జఘనాల జర్కులూ, ఫిలిం బెస్ట్ ప్రోగ్రామ్సూను.

సినిమాల వరస చూస్తే ప్రేమలు, ప్రతీకారాలూ, కక్షలూ, కార్పణ్యాలూను. వావివరసలకు తావులేని ప్రేమకలాపాలు, డబుల్ మీనింగ్ డైలాగులూ, గుడ్డలు విప్పుకుని బహిరంగంగా గంతులు వేయడాలూ, మితిమీరిన సెక్సూ, వయొలెన్సూ...

'ఏ మీడియా చూసినా ఏమున్నది గర్వకారణం? సనాతన విలువల పతన పథాలవి - పరమ దారుణం!! అనిపిస్తుంది.

వాటి ప్రభావం కుర్రకారు మీద ఎలా వుంటుందనేది డిలేట్ లేకుండానే చెప్పవచ్చును.

రాకేష్ ఇంటర్ ఫస్టియర్ స్టూడెంటు. పదహారేళ్ళుంటాయి. మరో ఊరి నుంచి ట్రాన్స్‌ఫర్‌లో వచ్చి నెలక్రితం ఆ కాలేజీలో చేరాడు. బ్రిలియంట్ స్టూడెంటులాగే వున్నాడు. నెమ్మదిగానే కనిపిస్తాడు.

కానీ అరుణపట్ల అతని ప్రవర్తనే వింతగా వుంటోంది.

రాకేష్ క్లాస్‌కి అరుణ సైన్సు బోధిస్తూంటుంది. ఆమె పాఠం చెబుతూన్నంతసేపూ ఆమె వంకే అదోలా చూస్తూంటాడు రాకేష్. ఆ చూపులు ఆమెను కలవరపరుస్తుంటాయి. అతను పాఠంమీద దృష్టి నిలపడంలేదన్న సంగతి గ్రహించిన అరుణ రెండు మూడుసార్లు బాగా మందలించింది కూడాను.

అయితే పాఠంమీద అనాసక్తి కంటె, ఆ పిల్లాడిలో తనపట్ల ప్రస్ఫుటమవుతున్న ఆసక్తే కలవరపరచింది అరుణను. అతని కళ్ళు ఆరాధనతో తననే చూస్తూండడం ఆమె గమనిస్తూనే వుంది. తాను కనిపించినప్పుడల్లా అతని కళ్ళలోని మెరుపులను గుర్తిస్తూనే వుంది.

లీజర్ అవర్‌లో పిల్లలంతా ఆటలాడుకుంటూంటే రాకేష్‌మాత్రం అరుణ ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షమవుతున్నాడు. అతని కళ్ళలో కదలాడే భావానికి భాష్యం చెప్పుకోలేక తికమక పడుతూంటుందామె. మొదట్లో యాదృచ్ఛికం అనుకున్నా, రాను రాను ఆమెలో అనుమానం పొడసూపి దినదినాభివృద్ధి చెందనారంభించింది.

ఓసారి అరుణ స్టాఫ్ రూంలో ఒంటరిగా కూర్చుని ఏదో పుస్తకం రిఫర్ చేసుకుంటోంది. నెక్స్‌ట్ క్లాస్‌కి, ఉన్నట్టుండి ఎందుకో తలెత్తి చూస్తే గది కిటికీ దగ్గర నిలుచుని ఆమెనే చూస్తూ కనిపించాడు రాకేష్. ఆమె తల ఎత్తడంతో తడబాటుకు గురయి అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

మరోసారి ఆమె స్కూల్లో షటిల్ ఆడుతూంటే అతను క్లాసు ఎగ్గొట్టి ఆట చూస్తూ కూర్చున్నాడు. ఆ కుర్రాడి చూపులు తన వదనంమీదే కేంద్రీకృత మైనట్లూ, తన చూపులతో తన చూపులు కలప డానికి తాపత్రయపడుతున్నట్లు గ్రహించిన తనకు ఆటమీద ధ్యాస తప్పిపోయింది. ఒళ్ళు మండిపోయింది.

పాయసం పద్యాలు

అవసరం ఏదో...!

పనికిమాలిన సబ్సిడీలు మానేసి,
పోస్టర్లు ఇతరత్రా వేస్టేజి కట్టేసి,
సంధానం చేయండి నదుల నీళ్ళని
కళకళలాడగ సస్యశ్యామలం బీళ్లని!

నో యూజ్!

ఇరాక్‌ని పట్టుకుని 'బుష్' సాధించిందేమిటి
మానవనర మేధాన్ని 'స్త్రీ'ల కన్నీళ్ళని!
అతని విజయహాసం వెనక 'రక్తదాహం'
కోరలు తెరచి బిగిస్తున్నది పళ్ళని!!

ఇది అంతే!

వాహనం అలవాటయింది మానలేం
పెట్రోలు చూస్తే ఇక మరి కొనలేం
మనసు మారుతుంది తెల్లారితే
ఒక 'లీటరు'తో సర్దుకుపోదాంలే!

* * *

కొంత మేలు కరువు బియ్యం చేయూత
నిరుపేదలకే అంది ఉంటే ఇంకా బాగు
పాడావుడి పాపం అధికారులేం చేస్తారుట
అందినవాడి ఎదుట గుమ్మరిస్తారు
బియ్యంపోగు!

- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి



భారత్-పాకిస్తాన్ సినీ నటుల క్రికెట్!

రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి భారత, పాకిస్తాన్ నటులు నడుం బిగించారు. రెండు దేశాల నటులందరూ కలిసి క్రికెట్ ఆడటానికి నిర్ణయించుకున్నారు. సునీల్‌శెట్టి, ఇమ్రాన్‌ఖాన్ ఎలాగైనా ఈ ఆటను జరిపించాలని గట్టిగా కృషి చేస్తున్నారు. దాంతో వచ్చే లాభంతో క్యాన్సర్, టి.బి.రోగుల సహాయనిధికి ఉపయోగిస్తారని సినీ వర్గాలు చెబుతున్నాయి.

ఆ విధంగా రాకేష్‌తో అరుణ అనుభవం ఆమె ఎక్కడ వున్నా, ఏ పని చేస్తున్నా ఆ కుర్రాడు తనను వెంటాడుతున్నట్టూ, అతని చూపులు తనను ఆపాదమస్తకమూ తడుముతున్నట్లూ అనుభూతికి గురిచేసిందామెను. ఆ కుర్రాడి మనస్తత్వమూ, వైఖరీ కొంచెం కూడా బోధపడకుండా వున్నదామెకు.

ఆ రోజుకారోజు స్టాఫ్‌రూంలో తాను వొంటరిగా వున్న సమయం చూసి వికసించిన ఓ గులాబీ పూవును తెచ్చి తన ముందు నిలుచున్నాడతను. తాను తీక్షణంగా చూడడంతో ధైర్యం చాలక కాబోలు ఆ పువ్వును తనకు ఇవ్వకుండా టేబిల్‌మీద పెట్టేసి గబగబా అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. నిర్ఘాంతపోయింది తాను. అది ఎన్నో అనుమానాలకు, ఆలోచనలకు దారితీసిందామెలో. అర్థం అయి కాని మెసేజ్ ఏదో అందులో గోచరించింది. తనకంటె దాదాపు పదేళ్ళు వెనుక పుట్టిన ఆ కుర్రాడు, గురువైన తనతో అలా ప్రవర్తించడం అవమానకరంగా తోచింది. బాధ కలిగించింది. ఆగ్రహం రేపింది.

ఆ సంఘటనతో మనసు వికలమయి పోయింది అరుణకు. మూడ్ చెడిపోయింది. తన క్లాస్‌ని ఖాళీగా వున్న ఓ కొలీగ్‌కి అప్పగించి, తల బాధ ముంచుకురాగా, పర్మిషన్ తీసుకుని ఇంటికి వచ్చేసింది.

'అసలు ఆ కుర్రాడి ఉద్దేశ్యమేమిటి? అతని మనసులో ఏముంది? తనతో ఎందుకలా ప్రవర్తిస్తున్నాడు? తనపట్ల ఆకర్షితుడయ్యాడా? తనను ప్రేమిస్తున్నాడా?' అప్రయత్నంగా నవ్వు వచ్చిందామెకి.

అతని వయసేమిటి, తన వయసేమిటి? సినిమాలు, టీవీలు చూసీ, చెత్త కథలూ, చౌక బారు నవలలూ చదివీ కుర్రకారు పాడయి పోతోంది. అదే వాస్తవం అనుకుని మోసపోతోంది. రీల్ లైఫ్‌ని రియల్ లైఫ్‌కి అన్వయించుకోవడానికి చేసే ప్రయత్నంలోఅర్థంలేని భ్రమలకు గురవు తోంది. అభాసుపాలవుతోంది. ఫలితంగా ఇలాంటి వింత ప్రవర్తనలూ, ప్రాబ్లెమ్స్ వుత్పన్న మవుతున్నాయి. యువత యొక్క పతనానికి దారి తీస్తున్నాయి. సొసైటీ పొల్యూట్ అయిపోతోంది అనుకుని వ్యధ చెందిందామె.

గురువుకే లైను వేస్తూన్న ఆ కుర్రాణ్ణి ఇప్పుడే సరైన దారిలో పెట్టకపోతే అతని జీవితం పెడదారి పడుతుందనడంలో సందేహం లేదు. అందుకు తనవంతుగా ఏం చేయాలా అని ఆమె ఆలోచిస్తూ న్నంతలోనే మళ్ళీ ఆ సంఘటన జరిగింది.

ఆ రోజు - లంచ్ తరువాత పీరియడ్ ఖాళీగా వుంటే కాలేజ్ లైబ్రరీకి వెళ్ళింది అరుణ. ర్యాక్‌లోంచి ఏదో పుస్తకం తీసుకుంటూంటే, తన వెనక ఎవరో వున్నట్లు అనిపించి తిరిగి చూసింది.

రాకేష్!

బెదురు చూపులతో తనవంకే చూస్తున్నాడు.

చూపులలో తీక్షణతను గుప్పిస్తూ కాల్చేసేలా చూసిందామె అతని వంక. ఆ కుర్రాడి కళ్ళలో భయం ప్రస్ఫుటమయింది. ఏదో అనబోయినట్లు పెదవుల కలయిక కనిపించిందిగాని మాట బయటకు రాలేదు.

చటుక్కున జేబులోంచి ఓ ఉత్తరం తీసి మౌనంగా ఆమె చేతిలో పెట్టాడు.

ఆ హఠాత్సంఘటనకు ఆమె తెల్లబోతే, అక్కణ్ణుంచి జారుకోబోయాడు.

తేరుకుందామె. ఉత్తరం చదవకుండానే చింపి విసిరేసింది. కట్టలు తెంచుకున్న కోపంతో పూనకం వచ్చినదానిలా వూగిపోతూ ఆ కుర్రాడి చెంపలు ఎడాపెడా వాయించేసింది అది పబ్లిక్ ప్లేస్ అన్న స్పృహ అయినా లేకుండా.

కిమ్మనకుండా నిలుచున్న చోటు నుంచి కదలకుండా ఆ దెబ్బలను భరిస్తూ చేష్టలు వుడిగిన వాడిలా అలాగే ఉండిపోయాడు రాకేష్.

లైబ్రరీలోని జనమంతా అక్కడ మూగడంతో పెద్ద రభసే అయింది. అంతా తలోమాటా అన్నారు ఆ కుర్రాణ్ణి. నోరు మెదపకుండా తల వంచుకుని వుండిపోయాడు. దెబ్బలకో, మాటలకో తెలీదు - కన్నీళ్ళు బుగ్గలపైన జాలువారుతు న్నాయి.

అంతటితో వూరుకోలేదు అరుణ. అవమా వంతో, లజ్జతో ఆమె వొళ్ళు చచ్చిపోతోంది. ఆగ్రహంతో శరీరం కంపిస్తోంది. రాకేష్‌ని ప్రిన్సిపాల్ ముందు నిలబెట్టింది.

జరిగింది ఆలకించిన ప్రిన్సిపాల్ వదనం కోపంతో పొంగింది. ఆ కుర్రాడి వంక నిలువునా దహించివేసేటట్లు చూశాడు. అప్పటికప్పుడే రాకేష్‌కి టీ.సీ ఇచ్చి కాలేజ్ నుంచి బహిష్కరిస్తు న్నట్లు ప్రకటించాడు.

అంతలో నాలుగు ముక్కలైన ఉత్తరాన్ని తెచ్చి ప్రిన్సిపాల్ ముందు ఉంచాడు రాకేష్ ఫ్రెండ్ శేఖర్. అనాలోచితంగా ఆ ముక్కల్ని కలిపి పైకే చదివాడు ప్రిన్సిపాల్.

'మేడమ్! మీరు అచ్చం మా స్వర్ణక్కయ్య లాగే వున్నారు. మిమ్మల్ని చూస్తూంటే.. మమ్మల్ని విడిచిపెట్టి వెళ్ళిపోయిన అక్కయ్యే మీ రూపంలో మళ్ళీ-తిరిగొచ్చిందా అనిపిస్తోంది.

మేడమ్! నేను మిమ్మల్ని 'అక్కా' అని పిలిస్తే మీకు అభ్యంతరమా? అక్కయ్యకు గులాబీలంటే ప్రాణం. మీకూ రోజూ గులాబీలు తెచ్చివ్వాలన్న ఆశ! కోపగించుకుంటారా?

సారీ, మేడమ్! నేరుగా మీతో మాట్లాడే ధైర్యంచాలక ఈ ఉత్తరం రాస్తున్నాను. క్షమిస్తారు కదూ

- రాకేష్!

ఓ క్షణం ఆ గదిలో పిన్‌డ్రాప్ సైలన్స్ ఆవరించుకుంది.

నిర్ఘాంతపోయిన అరుణ, ఆ కుర్రాడి వంక వెర్రిగా చూసింది.

అపరాధభావన పెనవేసుకోగా, పదుగురి ముందూ దోషిలా నిలిచిన పాపానికి కన్నీరు కార్చుతూ వంచిన తల ఎత్తకుండా వున్నాడు రాకేష్.

ఆ భయంకర నిశ్శబ్దాన్ని చీల్చే సాహసం చేసింది ప్రిన్సిపాలే. "ఏమిటిది అరుణా?" అన్నాడు అయోమయంగా.

తడబడింది అరుణ. "నేను.. నేను.. ఆ ఉత్తరం విప్పి చూళ్ళేదు సార్! ఈ మధ్య ఈ అబ్బాయి ప్రవర్తన నా పట్ల వింతగా తోస్తే అది లవ్ లెటర్ అయి వుంటుందని అపోహపడ్డాను. ఐ .. యాం సారీ.. వెరీ సారీ.. " అంది తల వంచుకుని, ఒక్కో అక్షరమే కూడబలుక్కుంటూన్న దానిలా.

ఆ సిట్యుయేషన్ని ఈజ్ చేసే నిమిత్తం, "మీ అక్కయ్య పోయిందా రాకేష్? ఏం జరిగింది?" అనడిగాడు ప్రిన్సిపాల్.

రాకేష్ జవాబివ్వలేదు. మానసికంగా, శారీర కంగా గాయపడ్డ ఆ పసిమనసు మూగ వోయింది.

"క్యాన్సర్. రాకేష్ అక్కయ్య ఆర్నెల్ల క్రితం కారు యాక్సిడెంటులో చనిపోయింది. వాళ్ళక్క య్యంటే పంచప్రాణాలు వాడికి. వాళ్ళ నాన్నగారు

(గళ్ల) నుడి కట్టండి!



పజిల్ చేరవలసిన తేదీ
13-12-2003
అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పన అందచేస్తాము

ఆధారాలు:

అడ్డం

1. అయ్యో! చనవరివే అనుకున్నాము ఆలోచన కూడా ఉందే!
3. కత్తెర చివరనుంది కాబట్టి త్యాగరాజు పాటతో తొలగింది
5. ఈ తప్పులుంటే చదవటం కష్టం
6. ఒక్క పసే కాదు, ఊరి చివరనుంటేనే ఆకుపచ్చనిది కానవచ్చు
9. మంత్రో నజీరో ఈ మార్గమున వచ్చె
10. రెండుకు ముందు
13. దీనికి మేత వేస్తేనే నుడికట్టు నింపడం సులభం
15. చిన్న

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

నిలువు

2. నూనె, వ్యంగ్యంగా డబ్బుని కూడా వాడుకలో ఇలాగే అంటాం
3. ఇచ్చుటకు తీసుకుని రావచ్చు
4. కారణం ఉండాలి
7. ఆరంభంలో ప్రకారం ఉంటే పెండ్లికొడుకు శ్రేష్ఠుడవుతాడు
8. అధిపుడు
11. పాకిస్తాన్‌లో ఒక నగరం
12. చెడుకు విరుద్ధం
14. పదణాలలో దళము దొరక్కపోదు

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు .....

చిరునామా.....

.....

.....

పిన్‌కోడ్ :

19-11-2003 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు

1. ఎన్.వి. నారాయణ, రాజోలు
2. జి. వీరలక్ష్మి, నిడదవోలు
3. వి. నీలిమ, అనకాపల్లి
4. ఎస్.కె. నూర్జహాన్, కందుకూరు
5. పి. విజయలక్ష్మి, వరంగల్



కావాలనే ఆ ఊరు నుంచి ఇక్కడికి బదిలీ చేయించుకున్నారు - ఆ జ్ఞాపకాలను మరిచిపోవాలని. రాకేష్ అక్కయ్య అచ్చు అరుణ మేడమ్‌లాగే వుండేదనీ, ఇంచుమించు అదే వయసనీ, మేడమ్‌ని చూస్తే తన అక్కయ్యను చూసినట్లే వుంటోందనీ నాతో అంటూంటాడు. మేడమ్‌ని అక్కా అని పిలవాలనుందని వాడు తహతహ లాడుతూంటే, ఆ విషయం మేడమ్‌కి చెప్పమని నేనే ప్రోత్సహించాను..'' అంటూ వివరించాడు శేఖర్. ఆ పలుకులతో అరుణ మనసు ద్రవించి పోయింది. ఆమె కళ్ళమ్మట నీళ్ళు ధారకట్టాయి తనకు తెలియకుండానే. అమాయకుడైన ఓ పసివాణ్ణి అనాలోచితంగా అపార్థం చేసుకోవడమే కాక, పదిమందిలోనూ అల్లరిపెట్టి అవమానించింది. ఆ పసి మనసును గాయపరిచింది.

తన తొందరపాటుకు క్షమాపణలు చెప్పుకోవడమేకాక, పశ్చాత్తాపంతో అనునయంగా ఆ కుర్రాడి తల నిమిరి, కన్నీళ్ళు తుడిచింది. అప్రయత్నంగా ''తమ్ముడూ!'' అంది అక్కున చేర్చుకుంటూ.

"అక్కా!" అంటూ వికసించిన వదనంతో ఆమెకు అంటుకుపోయాడు రాకేష్, అంతవరకు జరిగిందంతా మరిచిపోయి.

అయితే - ఆ రాత్రంతా నిద్రపోలేదు అరుణ. ఆలోచ నలతో సతమతమయింది. తన తొందరపాటుకు హేతువేమిటి? పెడదారి త్రొక్కిన తన ఆలోచనా సరళేననడంలో సందేహం లేదు! తన ఊహలు, ఆలోచనలు పెడమార్గం పట్టడానికి కారణమే మిటి?

'టీవీ, సినిమాల ప్రభావం!' అన్నజవాబు స్ఫురించిందామెకి చటుక్కున.

అంతవరకు -వాటి ప్రభావంవల్ల కుర్రకారు మాత్రమే చెడిపోతోందన్న భ్రమలో వుండేది తాను. అది సరికాదు - వయోభేదము, లింగ భేదమూ లేకుండా అందరిపైనా సమానంగానే పడుతోంది వాటి ప్రభావం అన్నది తన విషయంలో రుజువయింది. అందరి ఆలోచనా సరళినీ సమానంగానే పొల్యూట్ చేస్తూన్న ఘనత వాటికే దక్కింది!

అందుకే - రాకేష్ ప్రవర్తనకు మరో మంచి భాష్యం చెప్పుకోలేకపోయింది తాను. వక్రమార్గంలోనే ఆలోచిస్తూ వచ్చింది. అసలు దురుద్దేశ్యం ఆ కుర్రాడిలో లేదు, తన తలపుల్లోనే వుంది. ఆ తలపులకు మూలకారణం నేడు వస్తూన్న సినిమాలు, టివీ ప్రోగ్రాములూను!?

'మనసనే నిర్మలమైన అద్దం మీద మరకల వంటివి అవి. మనోనైర్మల్యాన్ని మసకబరిచి మలినపుటాలోచనలకు తావిస్తూ చిత్తభ్రమకు ఊపిరిపోసే భయంకర శక్తి వాటికి వుండడం శోచనీయం.. దారుణం,' అనుకుంది అరుణ నిట్టూర్చుతూ. *